విశాలాంధ్ర
అనకాపల్లి
పేజి నెం. 6
సోమవారం 23, జూన్ 2025

బండిమాంబ అమ్మవారు పండగలో గండి రవికుమార్

విశాలాంధ్ర - సబ్బవరం: మండలంలోని మొగలిపురం గ్రామంలో గ్రామ దేవత శ్రీ బండిమాంబ అమ్మవారు పండగ మహోత్సవం ఆదివారం ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఉదయం 5 గంటల నుండి అమ్మవారికి ధూప, దీప, నైవేద్యాలతో, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెందుర్తి నియోజకవర్గం వైసీపీ నాయకులు గండి రవికుమార్, తులసి దంపతులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ అమ్మవారు ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలు అందరూ పై ఉండాలని ఆ అమ్మవారుని కోరుకున్నారు. ఆయనతో ఉప సర్పంచ్ సిరపరపు వాసు, వార్డ్ మెంబర్ గురి నాగమణి, వైసీపీ నాయకులు యధ్ల నాయుడు, ఎమ్మెల్యే దేముడు, గురి భరత్, తేజ ఉన్నారు.

ప్రారంభానికి సిద్ధంగా విద్యుత్ ఉపకేంద్రం

విశాలాంధ్ర - కె.కోటపాడు: మండలం చౌడువాడలో విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణం పూర్తిచేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉంది. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, గ్రామ సర్పంచ్ దాడి ఎరుకనాయుడుల చొరవతో ఏపీ ఈపీడీసీఎల్ ఉన్నతాధికారులు రూ.3.70 కోట్లతో విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపగా ప్రభుత్వం ఈ మేరకు నిధులు విడుదల చేసింది. ఇక్కడ విద్యుత్ ఉపకేంద్రం లేకపోవడంతో విద్యుత్ లో- వోల్టేజ్ సమస్యలతో ప్రజల ఇబ్బందులు పడేవారు. ఒక్కోసారి హై వోల్టేజ్ రావటం ఇళ్లలో ఉన్న గృహోపకరణాలు పూర్తిగా కాలిపోతుండేవి. రోజుల తరబడి విద్యుత్ సరఫరా ఉండేది కాదు. 2019లోనే అప్పటి టీడీపీ ప్రభుత్వం ఇక్కడ ఉపకేంద్రం ఏర్పాటుకు రెండున్నర కోట్లు మంజూరు చేసింది. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం దీన్ని విస్మరించింది. రెవెన్యూ అధికారులు కూడా స్థలం సమకూర్చక పోవడంతో ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు ఈ ఉపకేంద్రానికి కేటాయించిన నిధులు ఎలమంచిలి తరలించారు. తిరిగి 2024లో మరలా టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే బండారు ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయించారు. ఈ ఉప కేంద్రానికి నిరంతర విద్యుత్తును అందించే ప్రధాన లైన్లను చోడవరం మండలం వెంకన్నపాలెం నుండి ఏర్పాట్లు చేశారు. దీని ద్వారా గ్రామానికి కాకుండా చుట్టుప్రక్కల గుల్లేపల్లి, గరుగుబిల్లి, మల్లం పాలెం, పాచిలవాని పాలెం, చోడవరం మండలం రాయపురాజుపేట, శేమునాపల్లి, నరసాపురం తదితర గ్రామాలకు సైతం విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా సరఫరా జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. తమ ప్రాంతానికి విద్యుత్తు కేంద్రం ఏర్పాటు చేయడంతో ఆయా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చెత్తతో నిండిన సాగునీటి కాలువ

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని గోకులపాడు గ్రామంలో జాతీయ రహదారికి అనుకుని సాగునీటి కాలువలో చెత్తాచెదారం వేయడం జరుగుతుంది. తిమ్మాపురం పంచాయతీ పరిధిలోని ఉన్న ఈ గ్రామంలో నిత్యం అధికారులు తిరిగే ప్రాంతంలో గోకులపాడు గ్రామంలో చెత్త వేయడం వలన సాగునీరు ప్రవహించే సమయంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. చెత్త వేసిన స్థానిక పంచాయతీ పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నరసయ్య పేట పాలసొసైటీ అధ్యక్ష ఎన్నికలు

విశాలాంధ్ర - చోడవరం రూరల్: అనకాపల్లి జిల్లా చోడవరం మండలం నరసయ్య పేట గ్రామం పాల సొసైటీ అధ్యక్షులు ఎన్నికలు జరిగాయి. అధ్యక్షునిగా జనపరెడ్డి జగ్గారావు వీరితో పాటు ఇద్దరు డైరెక్టర్లు ఎన్నికయ్యారు. కొరసాల తాతయ్య బాబు, దాడి రాము ఈ కార్యక్రమంలో పాల సంఘం పెయింట్ సెక్రెటరీ దాడి రాము, హెల్పర్స్ దాడి సత్యనారాయణ, జనపరెడ్డి గోవిందరావు, ఇతర పాలకమండలి పాల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ పోతురాజు బాబు పండుగ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - మునగపాక: మండలంలో పాటిపల్లి,ఉమ్మలాడ గ్రామాల్లో ఈనెల 24వ తేది మంగళవారం జరగబోవు శ్రీ పోతురాజు బాబు పండుగ మహోత్సవంకు సంబంధించి ముద్రించిన పోస్టర్‌ను ఆదివారం అచ్యుతాపురం మండలం ఎస్.టి.బి.ఎల్ ఎమ్మెల్యే నివాసం వద్ద యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ చేతుల మీదగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గన్నవరంలో జనసేన ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - నాతవరం: నాతవరం మండలం గన్నవరం గ్రామం నందు శనివారం గొంప కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో జనసేన ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ సీనియర్ నాయకులు అప్పన దొరబాబు, మరియు నర్సీపట్నం టౌన్ జనసేన ప్రెసిడెంట్ అద్దేపల్లి గణేష్ హాజరయ్యారు. అప్పన దొరబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన సంవత్సర కాలంలోనే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో భాగంగా 1000 రూపాయలు పెన్షన్ పెంచి 4000 రూపాయలు ఇవ్వడం జరిగిందని, ఉచిత గ్యాస్ సిలిండర్ ,మరియు తల్లికి వందనం పథకం ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఇవ్వడం జరిగిందని చెప్పారు. అంతేకాకుండా రానున్న రోజుల్లో ప్రజల్లో మరింత నమ్మకంగా పనిచేస్తామని అన్నారు. అద్దేపల్లి గణేష్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం దిశగా ప్రజల్లో నిరంతరం ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండలం జనసేన పార్టీ యూత్ అధ్యక్షుడు బైన మురళి, జనసేన నాయకులు లంక సతీష్, బద్రి, చినరాజు, వేగిశెట్టి శ్రీనివాస్, రాజు అన్న, సూర్య శేఖర్, నవీన్, సంతోష్, టౌన్ నాయకులు మారిశెట్టి రాజా, త్రినాథ్, ఈశ్వర్, పలువురు పాల్గొన్నారు.

మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం 75 వ రోజుకు చేరుకుంది. మజ్జిగ పంపిణీ ముగింపు కార్యక్రమం పాయకరావుపేట ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సహకారంతో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే పాయకరావుపేట ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి శ్రీనివాస కుమార్, నేషనల్ కౌన్సిల్ మాజీ సభ్యులు జివిడి ప్రసాద్ బాబు, ఎలక్ట్రానిక్ మీడియా మాజీ అధ్యక్షులు కుందూరు రానా, గణేష్, జ్యోతి రాజు, జి. శివప్రసాద్, వెలగా ప్రసాద్, సఖిలేటి రాము, కే. నాగార్జున, శ్యామ్, సంస్థ చైర్మన్ బాలేపల్లి చినబాబు, ప్రెసిడెంట్ టిక్కలి వెంకట రామకృష్ణ, వైస్ చైర్మన్ కొత్తపల్లి చిట్టిబాబు, వైస్ ప్రెసిడెంట్ కరుటూరి లక్ష్మీనారాయణ, సెక్రెటరీ మొల్లేటి నారాయణమూర్తి, ట్రెజరర్ దుద్దుపూడి సత్యనారాయణ, గౌరవ సభ్యులు నల్లల చలపతిరావు, ఘనసాల వెంకటేశ్వరరావు, కాశిన గంగ, జాగు రాంబాబు, వెలుగుల అర్జున్ రావు, కోనేటి కృష్ణ, కర్రి వీరబాబు, మానేపల్లి రామకృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో పలువురు చేరిక

విశాలాంధ్ర - పరవాడ: మండలంలోని పెదముషిడివాడ పంచాయతీకి చెందిన పలువురు జనసేన పార్టీలో చేరారు. మాజీ సైనికులు ఇసరపు నాగరాజు, వి.వెంకటరమణ, పల్లా నూకరాజు, పల్లా దేముడు, బి.నాగభూషణ్‌తోపాటు ఇసరపు చిన్నారావు, పల్లా అప్పారావు, ఎస్.వెంకు నాయుడు, ఇసరపు గణేష్, శీర అప్పలరాజు, పల్లా కుమార్, బి.నిఖిత్ తదితరులు ఆదివారం జనసేన తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతిఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషిచేయాలని పంచకర్ల సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బలిరెడ్డి అప్పారావు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు, ఈ.బోనంగి సర్పంచ్ బొద్దపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కరణం నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి మండల టీడీపీ సంస్థాగత ఎన్నికల పరిశీలకుడుగా మహాలక్ష్మి నాయుడు

విశాలాంధ్ర - సబ్బవరం: అనకాపల్లి మండల టిడిపి సంస్థాగత ఎన్నికల పరిశీలకుడుగా మండలంలోని అంతకాపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ మండల టీడీపీ అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మి నాయుడును నియమించినట్లు టీడీపీ రాష్ట్ర కార్యాలయం మంగళగిరి నుండి తమకు ఉత్తర్వులు అందినట్లు మిడతాడ మహాలక్ష్మి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మండల టీడీపీ అధ్యక్షుడిగా 8 సంవత్సరాల పని చేసిన అనుభవం తనకు ఉందని,అలాగే టీడీపీ పార్టీ ఆవిర్భావం నుండి టీడీపీకి సేవలు అందిస్తూ సీనియర్ నాయకులుగా ఉన్నట్లుగా ఆయన తెలిపారు. అలాగే అంతకాపల్లి పంచాయతీ ఉప సర్పంచ్ గాను, సాగునీటి సంఘం అధ్యక్షులు గాను పనిచేసిన అనుభవం ఉందని ఆయన తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తమకు ఈ పదవిని ఇచ్చినందుకు గాను అధినేత చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మండల టీడీపీ శ్రేణులు, అభిమానులు మిడతాడ కు అభినందించారు.

నక్కవానిపాలెం పాల సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - సబ్బవరం: మండలంలోని ఆసకపల్లి పంచాయతీ శివారు నక్కవానిపాలెం విశాఖ డెయిరీ పాల ఉత్పత్తులదారుల సొసైటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ కర్రి నర్సింగరావు తెలిపారు. ఈ సందర్భంగా పాల సొసైటీ అధ్యక్షులుగా తమనాల సూరిబాబు ఎన్నికయ్యారు. అలాగే డైరెక్టర్లుగా నక్క తాతారావు, నోట్ల అప్పారావు, రేసుపూడి లక్ష్మణరావు,కర్రి బంగారు నాయుడు,మామిడి ముత్యాల నాయుడు, చిన్నిఅప్పారావు,చిన్ని వెంకునాయుడు,కరణం అప్పారావు, వల్లూరి వెంకట్రావు ఎన్నికైనారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోదరులు పంచకర్ల వెంకటేశ్వరరావు నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షుడు కర్రి కనకరాజు, జనసేన సీనియర్ నాయకులు బలిరెడ్డి అప్పారావు, సాలాపు వెంకటేశ్వరరావు, గండి దుర్గాప్రసాద్, బోకం స్వామినాయుడు, ఉప సర్పంచ్ కరణం సురేష్, గ్రామ పెద్దలు కర్రి బంగారనాయుడు, కర్రీ కృష్ణ, ఈపు అప్పలరాజు, గవర సింహాచలం నాయుడు, కరణం శ్రీనివాసరావు, కర్రీ బాలరాజు, కర్రి శ్రీను, బలిరెడ్డి రమణ, తమరాన సత్తిబాబు, నున్నగొప్పల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎంటిఎస్ ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంటిఎస్ 2008, 1998 ఉపాధ్యాయుల కౌన్సిలింగ్ ఆదివారం జిల్లా విద్యాశాఖ అధికారి యు.మాణిక్యం నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో 475 మందికి ఉపాధ్యాయులకు బదిలీలను నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వారు కోరుకున్న పాఠశాలలకు లేదా క్లస్టర్ పాఠశాలలకు ఉత్తర్వులు అందిన వెంటనే వీరంతా జాయిన్ కావాల్సి ఉంటుందని డీఈఓ యు.మాణిక్యం నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు

విశాలాంధ్ర - గొలుగొండ: గొలుగొండ మండలంలో మేజర్ పంచాయతీ ఎఎల్ పురం గ్రామంలో చెక్క వెంకట పద్మావతి కళ్యాణ మండపంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విశాఖపట్నం ఓమ్ని హాస్పటల్ డాక్టర్ జనరల్ ఫిజీషియన్ లగుడు నరేష్ ఉచిత వైద్య చికిత్స లు నిర్వహించడం జరిగింది. వీటిలో బీపీ, షుగర్, బరువు, ఈసీజీ టెస్టులు ఉచితంగా చేసి మందులను అందజేశారు. పరిసర గ్రామ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారని అలాగే వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చెప్పులు కుట్టుకునే వారికి గొడుగులు, గుడి ఆవరణ యందు కూర్చోవడానికి సిమెంట్ బెంచి, బల్లలు ఏర్పాటు చేయడం, అంగన్వాడి సెంటర్‌కి 15 వందల రూపాయల పిల్లలు ఆడుకునే కిట్‌లు, విద్యార్థులకు 100 నోట్ బుక్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు కార్యదర్శులు చెక్క సంతోష్, యక్కల నాగేశ్వరరావు, కుసుమంచి నానాజీ, వాసవి క్లబ్ సభ్యులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

విశాలాంధ్ర - అచ్యుతాపురం: చదువుతోపాటు క్రీడలలో రాణిస్తే ఉన్నత స్థాయికి చేరుకుంటారని మెడిరైజ్ హాస్పిటల్ డాక్టర్ జగదీష్, శ్రీ విష్ణు హాస్పిటల్ డాక్టర్ సుధీర్, మండలం బిజెపి అధ్యక్షులు కూండ్రపు నాయుడుబాబు అన్నారు. మండల కేంద్రమైన అచ్యుతాపురంనకు కూతవేటు దూరంలో ఉన్న భోగాపురం క్రీడ మైదానంలో కోచ్ వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి రగ్బీ క్రీడా శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన వారు పిల్లలు ఉద్దేశించి మాట్లాడుతూ క్యాంపులో నేర్చుకున్న క్రీడ మెలకువలను నిత్యం ఆచరించి, క్రీడ మైదానంలో నిరంతరం శ్రమించి గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయికి ఎదగాలన్నారు. అనంతరం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నుంచి వచ్చిన ధ్రువీకరణ పత్రాలను, రగ్బీ క్యాంపులో ఉత్తమ ప్రతిభ కనవరిచిన క్రీడాకారులకు పథకాలు, బహుమతులు అందజేశారు.

గ్రంథాలయంలో చదవడం మాకిష్టం

విశాలాంధ్ర - తెర్లాం: తెర్లాం శాఖ గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ పుస్తక పఠనం వలన విద్యార్థులకు మేలు జరుగుతుందని స్థానిక గ్రంథాలయం అధికారి సి.హెచ్.కృష్ణమూర్తి తెలిపారు. ఆదివారం విద్యార్థులచే అరేబియన్ నైట్ కథలు, బుద్ధుని బోధనలు, అలీబాబా 40 దొంగలు, అమ్మ చెప్పిన నీతి కథలు చదివించడం జరిగింది. చిల్డ్రన్స్ క్లబ్‌లో భాగంగా విద్యార్థులకు ఇంగ్లీస్ పదాలు పోటీలు నిర్వహించడం అయింది. ఈ కార్యక్రమానికి పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు ఇంగ్లీష్ పదాలు పోటీలు నిర్వహించడం అయింది. ఈ కార్యక్రమానికి పాఠకులు, విద్యార్థులు హాజరయ్యారు.

ఉపాధి హామీ పథకం ద్వారా పండ్లు, పువ్వుల తోటల పెంపకం

విజయనగరం కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర - విజయనగరం కంటోన్మెంట్: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అనుసంధానంతో జిల్లాలో పెద్ద ఎత్తున పండ్ల తోటల పెంపకాన్ని చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. ఎస్.సి, ఎస్.టి, చిన్న సన్న కార (ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న) రైతులు ఈ పథకానికి అర్హులని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరాని సంబంధించి ఉపాధి హామీ పథకం క్రింద వర్షాధారిత మరియు సాగునీటి వసతి ఉన్న వారికి పండ్లతోటల పెంపకంలో భాగంగా, జిల్లాలో 23 రకాల పండ్లతోటలు, 2 రకాల పూలతోటలు, మునగ పంటలను రాష్ట్ర ప్రభుత్వం మన జిల్లాలో విస్తృతంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

పథకం వివరాలు :

వర్షాధారిత, సాగునీటి వసతి ఉన్న పండ్లతోటల పెంపకం (వ్యక్తిగత రైతుల పొలములలో) మామిడి, జీడిమామిడి, సీతాఫలం, బత్తాయి, నిమ్మ, జామ, తైవాన్ జామ, సపోట, కొబ్బరి, అల్లనేరేడు, చింత, దానిమ్మ, అంజూర, పెద్ద రేగు, అవకాడో, పనస, డ్రాగన్ ఫ్రూట్, గులాబి, మల్లె, మునగ, కోకో, జాఫ్రా (సింధూరి), ఆయిల్ పామ్ (పామ్ ఆయిల్), మొదలగు ఉద్యాన పంటలకు సంరక్షణ, నిర్వహణ ఖర్చులు చెల్లించడం జరుగుతుంది. పంటలను బట్టి 100 శాతం ఉచితముగా 2 సం.ల నుండి 3 సంవత్సరాల వరకు రైతులకు ఖర్చులను చెల్లిస్తారని తెలిపారు.

లక్ష్యం: గత 2024-2025సం. మన జిల్లాలో 855 ఎకరాలలో వివిధ వర్షాధారిత ఉద్యాన పంటల పెంపకం చేపట్టడం జరిగినది. ఈ 2025-26 ఆర్థిక సంవత్సరంలో సుమారు 2,500 ఎకరాలలో ఉద్యాన పంటల పెంపకం చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు.

దరఖాస్తు చేసే విధానం: ఆసక్తి కలిగి, ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉన్న ఎస్.సి, ఎస్.టి, చిన్నసన్న కార రైతులు తమ దరఖాస్తులను సంబంధిత మండల కార్యక్రమ అధికారి /మండల పరిషత్ అభివృద్ధి అధికారి లేదా ఉపాధిహామీ అదనపు కార్యక్రమ అధికారి వారికి సమర్పించవలెను. లేదా గ్రామ క్షేత్ర సహాయకులు (ఫీల్డ్ అసిస్టెంట్)కు సమర్పించాలన్నారు. జిల్లాలోని ఎస్.సి, ఎస్.టి, చిన్నసన్నకార రైతులందరు తమ ప్రాంతానికి అనుకూలమైన పంటలను వేసుకోవడానికి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.